News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :334 | ఖమ్మం | బుధవారం జనవరి 14, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబురాలు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయి. మూడు రోజుల వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. పల్లెలు, పట్నాలు అన్న తేడా లేకుండా జనం పొద్దున్నే లేచి భోగి మంటలు వేసుకున్నారు. తమ లోగిళ్ల ముందు భోగి మంటల కాంతులు విరజిమ్మాయి. ఆ తర్వాత తమ ఇండ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేస్తూ సందడి చేశారు.

హైదరాబాద్ లోని పలు చోట్ల రాత్రి నుండే గేటెడ్ కమ్యూనిటీల్లో ప్రజలు ఆనందంగా భోగి మంటలు వేసి సంక్రాంతి సంబరాల్లో మునిగిపోయారు.భోగి మంటల చుట్టూ ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ ఉత్సవాల్లో చిన్నాపెద్దా తేడాలేకుండా సందడి చేశారు. దక్షిణాయనానికి, ధనుర్మాసానికి చివరి రోజు భోగి. ఇళ్లలోకి భోగభాగ్యాలను ఆహ్వానించే రోజు ఇది. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ఇంటికిచేరే రోజు. రైతులతోపాటు అందరి ముఖాల్లో నవ్వులు పూసే రోజు. భోగి అంటే 'తొలినాడు' అని ఒక అర్థం ఉంది. కొత్త సంవత్సరంలో పండుగలు భోగితోనే మొదలవుతాయి. ఈ రోజున ఇంటి ముందు భోగి మంట వేస్తే ఇంట్లోని చెడు, దరిద్రాన్ని తొలగించుకున్నట్లే అని నమ్మకం.





## శక్స్‌గావ్ లోయ మాదే- చైనా
## చైనా ప్రకటనను..ఖండించిన భారత్

జమ్ము కశ్మీర్ లోని వ్యూహాత్మక ప్రాంత మైన శక్స్‌గావ్ లోయ పై చైనా మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. శక్స్‌గావ్ లోయ భూ భాగం చైనా కు చెందినదని పేర్కొంది. తమ సొంత భూ భాగంలో మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టే హక్కు చైనా కు ఉందని వెల్లడించింది. కాగా, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని శక్స్‌గావ్ లోయలో చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) ద్వారా జరుగుతున్న

వివరాలు 2లో..

## రాష్ట్ర వ్యవసాయ చరిత్రలోనే ఒక చారిత్రక ఘట్టం..
# రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

- ఖరీఫ్ సీజన్‌లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- గతంలో 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించినట్లు వెల్లడి
- రైతుల భాగస్వామ్యంతో రికార్డు సాధ్యమైందని వెల్లడి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అండగా నిలుస్తూ రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేసింది. ఈ సీజన్ లో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది. 14 లక్షల మంది రైతులకు రూ.16 వేల 606 కోట్లు చెల్లించింది. రూ.1,425 కోట్ల బోనస్ ను వారి ఖాతాలో జమచేసింది. గత బీఆర్ఎస్ పాలన 2020-21 లో 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధిగమించింది. ఇది రాష్ట్ర వ్యవసాయ చరిత్రలోనే ఒక చారిత్రక ఘట్టం. ఈ విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన ట్విట్టర్లో వెల్లడించారు.రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో రికార్డు స్థాయిలో వరి సాగైంది. సుస్థిర పాలన, రైతులకు లాభం చేకూర్చే విధానాలు, విస్తరణ ఫలితాలతో రాష్ట్రంలో వ్యవసాయం ఏటేటా వర్ధిల్లుతోంది. గడిచిన రెండేండ్లలో తెలంగాణ దేశమందరి దృష్టిని ఆకర్షించేలా పంటల సాగులో కొత్త రికార్డులు నెల కొల్పింది.

### రైతుల మేలుకోరే పథకాలు

తొలి రెండేండ్లలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రా ధాన్యమిచ్చింది. రైతుల మేలుకోరే పథకాలకు భారీ బడ్జెట్ కేటాయిం చింది. తెలంగాణ రైతులను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలనే సంకల్పం తో రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసింది. రూ. 54,280 కోట్లతో వివిధ పథకా లను అమలు చేసింది. దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంది. 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా గతంలో

వివరాలు 2లో..

## భూసేకరణ వేగంగా
# పూర్తి చేయండి
### ఇంజినీర్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



ప్రాజెక్టుల కింద బ్రాంచి, పిల్లకాలువల వ్యవస్థను పూర్తి చేసేందుకు అవసరమైన భూసేకరణను వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇంజినీర్లకు సూచించారు. సీఎం మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో.. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితోపాటు పలువురు అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 16న ప్రారంభోత్సవం చేయనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖా- కోర్ట ఎత్తిపోతల పంపులు, సదర్మాట్ బ్యారేజీ వివరాలపై

వివరాలు 2లో..




## బిహార్‌లో కాంగ్రెస్‌కు
# ఎదురుదెబ్బ..
### ఎన్డీయే వైపు చూస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలు

పాట్నా: రెండు నెలల క్రితం బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. 243 అసెంబ్లీ స్థానాల్లో 202 సీట్లు దక్కించుకుని రాష్ట్ర చరిత్ర లోనే రికార్డు సృష్టించింది. తాజాగా బిహార్ రాజకీయాల్లో మరికొన్ని కీలక పరిణామాలు కూడా చోటుచేసుకోనున్నట్టు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో కేవలం 6 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పూర్తిగా ఖాళీ కానుందనే ప్రచారం బలంగా జరుగుతోంది.

వివరాలు 2లో..

# ఇరాన్ తో వ్యాపారం చేసే దేశాల పై 25 శాతం టారిఫ్ లు




వాషింగ్టన్ : ఇరాన్ తో వ్యాపారం చేసే దేశాల పై 25 శాతం టారిఫ్ లను విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ తో వ్యాపారం చేసే ఏ దేశమైనా అమెరికాతో చేసే వ్యాపారం పై 25 శాతం సుంకం చెల్లించాల్సి వుంటుంది. ఈ ఉత్తర్వు తుది మరియు నిశ్చయాత్మకమైనది అని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. ఇరాన్ ప్రధాన వాణిజ్య భాగస్వామ్యులలో చైనా, టర్కీ, భారత్, యుఎఇ, పాకిస్తాన్, అర్మేనియాలు ఉన్నాయి. ఈ ప్రకటన భారత్ తో పాటు ఐదు ప్రధాన వాణిజ్య భాగస్వామ్యదేశాల పై తీవ్ర ప్రభావం చూపనుంది. అమెరికా ఇప్పటికే భారత్ పై 50 శాతం సుంకాలను విధించింది. ఇది ప్రపంచం లోనే అత్యధికం. వాటిలో రష్యా నుండి చమురు కొనుగోళ్ల పై

వివరాలు 2లో..

# చైనా మాంజా వినియోగం...
### హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కు మానవ హక్కుల కమిషన్ నోటీసులు




- చైనా మాంజాకు సంబంధించి వెంటనే నివేదిక ఇవ్వాలని సీపీకి ఆదేశం
- మాంజా అమ్మకాలు, వినియోగాన్ని అరికట్టేందుకు తీసుకున్న చర్యలపై నివేదిక కోరిన హెచ్‌ఆర్సీ
- ఫిబ్రవరి 26 లోగా నివేదిక అందించాలన్న మానవ హక్కుల సంఘం

చైనా మాంజాకు సంబంధించి హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్‌కు తెలంగాణ మానవ హక్కుల కమిషన్ నోటీసులు జారీ చేసింది. రామారావు ఇమ్మానేని అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌ను మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా పరిగణించింది. చైనా మాంజాకు సంబంధించి తక్షణమే నివేదిక సమర్పించాలని సీపీని ఆదేశించింది.సంక్రాంతి పండుగ సమయంలో చైనా మాంజా ప్రాణాంతకంగా మారుతోన్న విషయం తెలిసిందే. ఈ అంశంపై న్యాయవాది రామారావుతో పాటు పలువురు ఇతర న్యాయవాదులు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.ఈ నేపథ్యంలో మాంజా అమ్మకాలను,

వివరాలు 2లో..

# కవ్వింపులకు దిగితే సిందూర్ సిద్ధం




న్యూ దిల్లీ: పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకే)లోని ఉగ్రవాద శిబిరాలు లక్ష్యంగా గత ఏడాది చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా సమర్థవంతంగా తిప్పికొడతామని హెచ్చరించారు. 2026 లో తొలిసారి ద్వివేది మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాకిస్థాన్ ఎలాంటి పొరపాట్లు చేసిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఆర్మీ మోహరించిన బలగాలు భూతల దాడులు చేసేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నాయని చెప్పారు. జమ్మూ కశ్మీర్ లోని నౌషెరా-రాజౌరి సెక్టార్ లో తాజాగా పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌ల సంచారాన్ని గుర్తించడం పై మాట్లాడుతూ, ఈ అంశం మంగళవారం నాడు పాకిస్థాన్ తో డీజీఎంఓ

వివరాలు 2లో..

## పురపాలక ఎన్నికల్లో సత్తా చాటుతాం
### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



పురపాలక ఎన్నికల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని, నంబర్‌వన్‌గా నిలిచి సత్తా చాటుతామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠి నిర్వహించారు. "మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలో దిగేందుకు మేం సిద్ధమవుతున్నాం. పొత్తుల కోసం ఎవరూ మమ్మల్ని సంప్రదించలేదు. గెలిచే వారికే టికెట్ ఇస్తాం. నిబద్ధత ఉన్న కార్యకర్తలకే మా ప్రాధాన్యం. భాజపా ఎదుగుదలను చూసి ఓర్వలేక కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నేతలు ఏవేవో మాట్లాడుతున్నారు.రాజకీయ పార్టీ అయిన జనసేన రాష్ట్రంలో పోటీ చేస్తే తప్పేముంది?

వివరాలు 2లో..

# శక్స్‌గావ్ లోయ మాదే- చైనా చైనా ప్రకటనను..ఖండించిన భారత్

-మొదటిపేజీ తరువాయి

మౌలిక సదుపాయాల నిర్మాణాలు చట్ట విరుద్ధం, చెల్లనిదిగా భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. వాటిని తాము గుర్తించలేదని పేర్కొంది. శక్స్‌గావ్ లోయ ప్రాంతం భారత్ ?తో విడదీయలేని భాగమని పేర్కొంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ తాజాగా చేసిన వ్యాఖ్యల పై ప్రాధాన్యం సంతరించుకుంది. శక్స్‌గావ్ లోయ ఉన్న భూ భాగం చైనా కు చెందినది. తమ సొంత భూభాగంలో మౌలిక సదుపాయల నిర్మాణం చేసుకునే హక్కు చైనా కు ఉంటుందన్నది. చైనా వైఖరి మారలేదు విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్

చైనా, పాకిస్థాన్ 1960 వ దశకంలో ఒక సరిహద్దు ఒప్పందం పై సంతకాలు చేశాయి. రెండు దేశాల మధ్య సరిహద్దులను గుర్తించాయి. ఈ పరిష్కారం రెండు సార్వభౌమ దేశాల హక్కులకు సంబంధించినది. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) అనేది స్థానిక ఆర్థిక, సామాజిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి, ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన ఒక ఆర్థిక సహకార ప్రాజెక్ట్. చైనా, పాక్ మధ్య సరిహద్దు ఒప్పందం, సీపీఈసీ కశ్మీర్ సమస్య పై చైనా వైఖరిని ప్రభావితం చేయవు. ఈ విషయంలో చైనా వైఖరి మారలేదు అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పష్టం చేశారు. జమ్ము కశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు, పూర్తిగా భారతదేశంలో అంతర్భాగాలని రణధీర్ జైస్వాల్ తెలిపారు. అలాగే అవి దేశంతో విడదీయలేని భాగాలని పేర్కొన్నారు. ఈ విషయాన్ని చైనా, పాకిస్థాన్ అధికారులకు ఇప్పటికే చాలాసార్లు స్పష్టంగా తెలియజేశామని వెల్లడించారు. శక్స్?గావ్ లోయలో వాస్తవ పరిస్థితిని మార్చడానికి చైనా చేస్తున్న ప్రయత్నాల పై తాము నిరంతరం నిరసన తెలియజేస్తున్నామని స్పష్టం చేశారు. తమ ప్రయోజనాలను కాపాడు కోవడానికి అవసర మైన చర్యలు తీసుకునే హక్కు భారత్? కు ఉందని వెల్లడించారు. ఇప్పుడిప్పుడే భారత్, చైనా మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలో శక్స్?గావ్ వ్యాలీ అంశం మరోసారి ఇరుదేశాల మధ్య తీవ్ర దుమారం రేపుతోంది.

# కవ్వింపులకు దిగితే సిందూర్ సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

స్థాయిలో ప్రస్తావనకు వచ్చిందని, పాక్ ను కంట్రోల్‌లో ఉండాల్సిందిగా చెప్పామని అన్నారు. ఎలాంటి పరిస్థితు లైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షిపణి, రాకెట్ ఫోర్స్‌ను ఇండియన్ ఆర్మీ సిద్ధం చేస్తోందన్నారు. జమ్మూ కశ్మీర్‌లో జనవరి 10 న సుమారు ఆరు డ్రోన్‌లు, జనవరి 11,12 తేదీల్లో రెండు నుంచి మూడు డ్రోన్‌లు కనిపించాయని చెప్పారు. అవి చాలా చిన్న డ్రోన్ లని, లైట్లు వెలుగుతూ తక్కువ ఎత్తులో ఎగురుతున్నాయని, డిఫెన్సివ్ డ్రోన్‌లు కావచ్చని అన్నారు. జమ్మూ కశ్మీర్ లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా ప్రస్తుతం అవి నియంత్రణ లోనే ఉన్నాయని, ఈశాన్య రాష్ట్రాల సరిహద్దుల్లోనూ పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని ద్వివేది చెప్పారు. ఇదే సమయంలో జమ్మూ కశ్మీర్ లో 2025 లో మొత్తం 31 మంది ఉగ్రవాదులను హతమార్చామని, వారిలో 65 శాతం మంది పాకిస్థాన్ సంతతి వారేనని తెలిపారు. వీరిలో ఆపరేషన్ మహాదేవ్ సమయంలో పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు నిందితులు కూడా ఉన్నారని తెలిపారు. ఉగ్రవాద శ్రేణుల్లోకి కొత్తగా నియామకాలు దాదాపు లేవన్నారు. 2025 లో కేవలం రెండే కేసులు ఉన్నాయని చెప్పారు. ఎనిమిది ఉగ్రవాద

శిబిరాలు ఇప్పటికీ చురుకుగా ఉన్నాయి. వీటిలో రెండు అంతర్జాతీయ సరిహద్దుకు ఎదురుగా, ఆరు నియంత్రణ రేఖ వెంబడి ఉన్నాయి. ఎలాంటి కదలికలు కానీ శిక్షణా కార్యకలాపాలు కానీ ఉన్నట్టు గుర్తించినట్లయితే అవసర మైన ఏ చర్యనైనా తీసుకుంటాం అని ద్వివేది చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో 88 గంటల పాటు సైన్యం అత్యంత సమర్థవంతంగా పనిచేసిందనిన్నారు. కవ్వింపు చర్యలకు దిగితే కచ్చితంగా పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని పాక్‌ను హెచ్చరించారు.

# బిహార్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆరుగురూ సామూహికంగా కానీ, కనీసం వారిలో మూడింట రెండు వంతుల మంది (నలుగురు) కానీ పార్టీకి గుడ్ బై చెప్పి, ఎన్డీయేతో జతకట్టే అవకాశాలున్నాయని తెలుస్తోంది. మకర సంక్రాంతి తరువాత ఏ క్షణంలో నైనా ఈ పరిణామాలుం టాయని చెబుతున్నారు. మకర సంక్రాతి పండుగను పురస్కరించుకుని బిహార్ కాంగ్రెస్ కార్యాలయంలో 'దహి-చుర' (పెరుగు-అటుకులు) కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆరుగురు ఎమ్మెల్యేలలో ఒక్కరు కూడా హాజరు కాలేదు. కాంగ్రెస్ అధిష్ఠానం చొరవతో గత వారంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎంజీఎన్‌ఆర్‌జీఏ అంశంపై పాట్నాలో సమావేశం నిర్వహించింది. దీనికి ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే గైర్హాజయ్యారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఖాళీ కానుందనే ప్రచారానికి మరింత బలం చేకూరుతోంది. కాగా, మకర సంక్రాంతి తర్వాత కాంగ్రెస్ నుంచి వలసలు ఉంటాయని, ఆ పార్టీ ఎమ్మెలంతా ఎన్డీయేలో చేరే అవకాశం ఉందని నితీశ్ క్యాబినెట్‌లో ఎల్‌జేపీ మంత్రి సంజయ్ సింగ్ తెలిపారు. అయితే ఈ ఊహాగానాలకు బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ రామ్ తోసిపుచ్చారు. ఎన్డీయే నేతలు వదంతులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ పెద్దన్నగా జేడీయూ: నితీశ్ కుమార్ సారథ్యం లోని జేడీయూ ఇటీవల 85 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 89 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. దీంతో ఎన్డీయే పెద్దన్నగా జేడీయూ స్థానాన్ని బీజేపీ దక్కించుకుంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు జేడీయూకు మద్దతుగా నిలిస్తే ఆ పార్టీ సంఖ్యాబలం 91 కి చేరుతుంది. ఇదే జరిగితే ఎన్డీయే పెద్దన్న క్రెటిడ్‌ను జేడీయూ తిరిగి దక్కించుకుంటుంది.

# జరిమానాలో 50 శాతం డిస్కౌంట్ ప్రకటించిన ప్రభుత్వం..

-మొదటిపేజీ తరువాయి

నిబంధనలు ఉల్లంఘించిన ఇలాంటి సంస్థల పై చట్ట ప్రకారం జరిమానాలు విధిస్తున్నామని, అయితే వ్యాపారులకు ఊరటనిచ్చేందుకు ప్రభుత్వం తాజాగా జరిమానాలో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం కల్పించిన ఈ వెసులుబాటుతో జరిమానాలు ఎదుర్కొంటున్న వ్యాపార సంస్థలు గడువు లోగా తమ బాధ్యతలను పూర్తి చేస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మార్చి 31 గడువు ముగిసిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్ చేయించు కోని హౌసింగ్ ప్రాజెక్టుల పై కఠిన చర్యలు ఉంటాయని శివారెడ్డి స్పష్టం చేశారు. అటువంటి వారికి ముందుగా నోటీసులు జారీ చేసి, ప్రాజెక్టు మొత్తం విలువలో 10 శాతం అపరాధ రుసుముగా విధిస్తామని హెచ్చరించారు. అంతే కాకుండా, నిబంధనలు పాటించని ప్రాజెక్టుల్లో ఫ్లాట్లు అమ్ముకోవడానికి లేదా వాటి గురించి ప్రచారం చేయడానికి కూడా అనుమతి ఉండదని ఆయన వెల్లడించారు. త్రైమాసిక పురోగతి నివేదికలు సమర్పించడం వల్ల ప్రాజెక్టు నిర్మాణం ఏ దశలో ఉందో రెరాకు స్పష్టమైన అవగాహన ఉంటుందని ఆయన వివరించారు. దీనివల్ల కొనుగోలుదారుల నుంచి సేకరించిన నిధులను ఇతర ప్రాజెక్టులకు మళ్లించే అవకాశం ఉండదని, వ్యాపారులు గడువు లోగా ప్రాజెక్టులు పూర్తి చేసేలా చూడాల్సిన బాధ్యత రెరా పై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నివేదికలను ఆన్‌లైన్‌లోనే అప్‌లోడ్ చేయవచ్చని, నిర్మాణం పూర్తయ్యాక రెరాలో అఫిడవిట్ ఫైల్ చేస్తే సంబంధిత ప్రాజెక్టులకు మళ్లీ నోటీసులు జారీ కావని తెలిపారు. రెరా నిబంధనల పై ప్రజల్లో, రియల్ ఎస్టేట్ వ్యాపారుల్లో అవగాహన పెంచేందుకు గాను జనవరి 28, 29 తేదీల్లో కడపలో ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. అలానే ప్రభుత్వం ప్రకటించిన ఈ రాయితీ అవకాశాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మరో వివాదంలో అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి

-మొదటిపేజీ తరువాయి

అక్కడ హంగామా సృష్టించారని తెలుస్తోంది. పరిస్థితి అదుపు తప్పి నిర్వాహకుడి పై దాడి వరకు వెళ్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీని పై బాధితుడు ఫకృద్దీన్ జిల్లా ఎస్పీ జగదీష్ ను ఆశ్రయించి అధికారికంగా ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర స్పందన వ్యక్తమవుతోంది. ఈ వ్యవహారం పై పోలీసులు విచారణ ప్రారంభించగా, పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మరో వైపు, ఎమ్మెల్యే పేరు వరుసగా వివాదాల్లో వినిపించడం రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది.

# ఇరాన్ తో వ్యాపారం చేసే దేశాల పై 25 శాతం టారిఫ్ లు

-మొదటిపేజీ తరువాయి


విధించిన 25 శాతం కూడా ఉంది. భారత్ నుండి ప్రధాన ఎగుమతుల్లో బియ్యం, టీ, చక్కెర, ఔషధాలు, మానవనిర్మిత ఫైబర్ లు, విద్యుత్ యంత్రాలు, కృత్రిమ ఆభరణాలు ఉన్నట్లు టెహ్రాన్ లోని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. ఇరాన్ నుండి భారత్ ప్రధానంగా డ్రైఫ్రూట్స్, అకర్బన, సేంద్రీయ రసాయనాలు, గాజు సామాను ఉన్నాయి. ఆన్‌లైన్ డేటా విజువలైజేషన్, పంపిణీకి చెందిన అబ్జర్వేటరీ ఆఫ్ ఎకనామిక్ కాంప్లెక్సిటీ (ఒఇసి) ప్రకారం 2023 లో భారత్ నుండి ఇరాన్ కు ఎగుమతులు మొత్తం 1.19 బిలియన్ డాలర్లు కాగా, భారత్ లోకి దిగుమతుల మొత్తం 1.02 బిలియన్ డాలర్లు. 2023 లో, భారత్ నుండి ఇరాన్ కు అత్యధికంగా ఎగుమతులు బియ్యం (734 మిలియన్ డాలర్లు), సోయాబీన్ మీల్ (96.8 మిలియన్ డాలర్లు), అరటిపండ్లు (52 మిలియన్ డాలర్లు) ఎగుమతి అయ్యాయి.

# యూట్యూబర్ అన్వేష్‌పై మరోసారి కరాటే కల్యాణి ఆగ్రహం

**భారత పాస్‌పోర్టు పట్ల అన్వేష్ అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కరాటే కల్యాణి**

**భారతదేశంలో పౌరసత్వం ఎంత ముఖ్యమో పాస్‌పోర్టు కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్య**

**పాస్‌పోర్టుపై రాజముద్ర ఉంటుందన్న కరాటే కల్యాణ**



'నా అన్వేషణ' యూట్యూబర్ అన్వేష్‌పై ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారత పాస్‌పోర్టును దరిద్రపు పాస్‌పోర్టు అని అన్వేష్ వ్యాఖ్యానించడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లే భారతీయులకు పాస్‌పోర్టు ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. పాస్‌పోర్టు గురించి పోలీస్ వెరిఫికేషన్ కూడా జరుగుతుందని, దీనికి ఎంతో విలువ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. అతడి పాస్ పోర్టును రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. పాస్‌పోర్టుపై రాజముద్ర ఉంటుందని, అలాంటి పాస్‌పోర్టును ఎంతో జాగ్రత్తగా చూసుకుంటామని ఆమె అన్నారు. మనం ఎంతో జాగ్రత్తగా చూసుకునే పాస్‌పోర్టును అన్వేష్ దూషిస్తున్నాడని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు గంటలు వెరిఫికేషన్ కోసం నిరీక్షించేలా చేశారని అన్వేష్ చెబుతున్నాడని, కానీ అతని ప్రవర్తన చూసి వెయిట్ చేయించారని ఆమె విమర్శించారు. అన్వేష్ పాస్‌పోర్టు రద్దయ్యేంత వరకు తాము పోరాడతామని ఆమె అన్నారు. అన్వేష్ భారత్‌లో అడుగుపెట్టిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాష్ట్ర వ్యవసాయ చరిత్రలోనే ఒక చారిత్రక ఘట్టం..

# రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

- మొదటి పేజి తరువాయి

ఎన్నడూ లేని విధంగా 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను అదుకునేం దుకు ప్రభుత్వం వెనుకాడలేదు. గత ఏడాది మార్చి, సెప్టెంబర్లో వడగం డ్లు. వర్షాలతో నష్టపోయిన 94462 మంది రైతులకు రూ. 95.39 కోట్ల పరిహారం అందించింది. ఇటీవల మార్చి, ఏప్రిల్లో వచ్చిన భారీ వర్షా లకు నష్టపోయిన 36449 మంది రైతులకు రూ.44,19కోట్ల పరిహారం అందించింది.

# భూసేకరణ వేగంగా పూర్తి చేయండి

- మొదటి పేజి తరువాయి

ఆరా తీసినట్టు సమాచారం. వీటితోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గంలోని చిన్నకాళేశ్వరం ఎత్తిపోతలపైనా సమీక్షించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరావాస డిజైన్లను త్వరగా పూర్తిచేసి, వాటిని కేంద్ర జల సంఘానికి పంపించి ఆమోదం తీసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో భూసేకరణ ప్రక్రియ పురోగతి ఎలా ఉందని అడిగారు. ఏయే ప్రాజెక్టుల కింద ఏ మేరకు భూసేకరణ చేయాలో నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

# పురపాలక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- మొదటి పేజి తరువాయి

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును అప్పుడు కేసీఆర్, ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణ సెంటిమెంట్‌కు వాడుకుంటున్నారు. జిల్లాల పునర్విభజనపై అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలి. 'సంచార్ సాథీ' యాప్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించింది. కానీ, ఎవరైనా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడితే వారి బ్యాంకు ఖాతా నుంచి నేరుగా డబ్బులు డెబిట్ కావాలని సీఎం అంటున్నారు. ఇది వాళ్ల ద్వంద్వ వైఖరి. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం తప్పే. కానీ ఆ వీడియోలను బయట పెట్టడం సరికాదు. దానివల్ల అవమానానికి గురైన వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు" అని రామచందర్‌రావు అన్నారు.

# చైనా మాంజా వినియోగం...

- మొదటి పేజి తరువాయి

వినియోగాన్ని నిరోధించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్ర నివేదికను అందించాలని సీపీని మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. ఫిబ్రవరి 26వ తేదీలోగా పోలీసులు చేపట్టిన చర్యల నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. చైనా మాంజా నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. ఈ దారానికి గాజు ముక్కల పొడిని అద్దుతారు. ఈ దారంతో పతంగులను ఎగురవేసిన సందర్భాలలో పక్షులు గాయపడటం, కొందరు మనుషులు కూడా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. బైకులపై వెళ్లేవారికి ఈ దారం మెడకు తగిలితే ప్రమాదకరంగా పరిణమించి కోసుకుపోయే అవకాశం ఉంది. ఇటీవల చైనా మాంజా కారణంగా పలువురు మరణించారు. ఈ నేపథ్యంలో చైనా మాంజా వినియోగంపై మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా స్పందించింది.

# సంక్రాంతి కానుకగా కేంద్రం నుంచి భారీగా నిధులు విడుదల

సంక్రాంతి వేళ ఏపీ కి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కీలక మైన వైద్యారోగ్య శాఖకు సంబంధించి భారీగా నిధులు విడుదల చేసింది. ఇక దేశంలో ఆరోగ్య రంగానికి రాష్ట్రాల వారీగా కేటాయించబడిన 15 వ ఆర్థిక సంఘం నిధులను పూర్థి స్థాయిలో సాధించిన ఘనత కూడా రాష్ట్రానికి దక్కింది. ఈ నిధులను రాష్ట్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, గ్రామీణ-పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనుంది రాష్ట్ర ప్రభుత్వం. గత 19 నెలలుగా ఆంధ్రప్రదేశ్‌లో వైద్యారోగ్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. 15 వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రాష్ట్రానికి కేటాయించిన మొత్తం రూ.2,600 కోట్ల గ్రాంటును పూర్తి స్థాయిలో సాధించడంలో ఆంధ్రప్రదేశ్ విజయం సాధించింది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఐదో, చివరి విడతగా రూ.567.40 కోట్లను కేంద్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేసేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇప్పటికే 1,467 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 సామాజిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. గతంలో నిలిచిపోయిన లేదా ఆలస్య మైన నిర్మాణ పనులకు వేగం తీసుకొచ్చిన ఫలితంగానే కేంద్రం నుంచి చివరి విడత నిధులు విడుదలయ్యాయని మంత్రి తెలిపారు. 2021-22 నుంచి 2025-26 మధ్య కాలానికి రాష్ట్రానికి రావాల్సిన రూ.2,600 కోట్లలో ఇప్పటివరకు రూ.2,033 కోట్లు విడుదల కాగా, అందులో రూ.1,896 కోట్లను ఇప్పటికే ఖర్చు చేసినట్లు అధికారులు వివరించారు. మొత్తం విడుదలైన నిధుల్లో 43 శాతం కూటమి ప్రభుత్వ హయాం లోనే రావడం గమనార్హం. అలాగే ఖర్చులోనూ దాదాపు సగం నిధులు గత 19 నెలల్లోనే వినియోగించామని వెల్లడించారు. సోమవారం విడుదలైన రూ.567.40 కోట్లలో రూ.233.45 కోట్లు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణానికి కేటాయించారు. రూ.218.11 కోట్లు డయాగ్నస్టిక్ సేవల అభివృద్ధికి, రూ.55.89 కోట్లు గ్రామీణ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లకు, రూ.52.71 కోట్లు పట్టణ ప్రాంత ఆరోగ్య సేవల విస్తరణకు కేటాయించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం సాయంత్రం నిర్వహించిన 2025-26 బడ్జెట్ సమీక్ష సమావేశం ముగిసిన కొద్ది సేపటికే కేంద్రం నుంచి చివరి విడత నిధులు విడుదల కావడం విశేషంగా మారింది. ఇది వైద్యారోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వం చేసిన సమన్వయ ప్రయత్నాలకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి కేటాయించిన ప్రతి రూపాయిని ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడేలా ఖర్చు చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## మండల ప్రజలకు సంఘం గ్రామ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు.

● బిజెపి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో సంఘం గ్రామంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ మకర సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా మండల ప్రజలు సంఘం గ్రామ ప్రజలు మంచి వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దని.
మీడియా ద్వారా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు.

## వలిగొండ మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

● బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.
మకర సంక్రాంతి కనుమ పండుగ మంచి వాతావరణంలో జరుపుకోవాలని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు.

## పహిల్వాన్ పురం గ్రామ ప్రజలకు మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

● పైల్వాన్ పురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీకాంత్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం , ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న పైల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లపు శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ. మకర సంక్రాంతి కనుమ పండుగను మండల ప్రజలు మంచి వాతావరణంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని మండల ప్రజలకు గ్రామ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపినారు.

## లింగరాజు పల్లి గ్రామ ప్రజలకు మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

● వలిగొండ మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో బొడ్డు పెల్లి వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ. మండల ప్రజలు మకర సంక్రాంతి కనుమ పండుగను కుటుంబ సభ్యులతో మంచి వాతావరణంలో జరుపుకోవాలని.
మకర. సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపినారు.

# ఘనంగా భద్రాచలంలో ముగ్గుల పోటీలు...


**మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జనవరి 13,**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ అన్నారు. పట్టణంలోని ఏ.ఎస్.ఆర్ కాలనీలో జిమ్ రవి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ... సంక్రాంతి చాలా పెద్ద పండుగ, అందరూ సంతోషంగా జరుపుకునేది. రంగురంగుల ముగ్గులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముగ్గులు బాగా వేశారని ప్రశంసించారు. మహిళలు చదువులో రాణించాలని ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. అదేవిధంగా ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి 17వ వార్డు మెంబర్ సున్నం భూలక్ష్మి, ప్రముఖ వైద్యులు కృష్ణ ప్రసాద్, ఆంధ్రప్రభ జర్నలిస్ట్, కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ అధినేత విజ్జిగిరి రాజా కిరణ్, శ్రీ వాసవి మాత సేవ నిధి చలవాది చారిటీస్ ఫౌండర్ రవి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ సురేష్ , కాలనీ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం.

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క..**





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 13,** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి
రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. కొత్తగూడెం, పినపాక, దుమ్ముగూడెం లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అశ్వరావుపేట, ఇల్లందు పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి...



**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 13,** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.
జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

● బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు పండుగను మంచి వాతావరణంలో జరుపుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

## ఆరూరు గ్రామ ప్రజలకు మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు.

బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామ లో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
మకర సంక్రాంతి కనుమ పండుగ మంచి వాతావరణంలో జరుపుకోవాలని మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు.

## సంగం గ్రామ ప్రజలకు సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న సంఘం గ్రామంలో మంద నరసింహ మీడియాతో మాట్లాడుతూ.
మకర సంక్రాంతి కనుమ పండుగ సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు పండుగ వాతావరణం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంచి వాతావరణం లో జరుపుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

# ముగిసిన నేషనల్ యూత్ డే -- అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్...





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,**స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణం, భగవాన్ దాస్ కాలనీలో నిర్వహించిన అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2026 (సీజన్ 3) ఉల్లాసంగా, ఉత్సాహభరితంగా ముగిసింది. మూడు రోజుల పాటు ప్రతిరోజూ అర్ధరాత్రి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 టీములు పాల్గొని క్రీడాభిమానులను అలరించాయి.

ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి -- అర్షద్, హరీష్, రెండవ బహుమతి -- సుశాంత్, రాంబాబు, మూడవ బహుమతి -- సాయి, పండు, నాల్గవ బహుమతి -- మోషి, యశ్వంత్ గెలుచుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ తెల్లం వెంకట్రావు గారు మాట్లాడుతూ, యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకుంటూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా శారీరక-- మానసిక ఆరోగ్యానికి, క్రమశిక్షణకు, స్నేహభావానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల్లో ముందుకు సాగి దేశ ఔన్నత్యానికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పట్టణ పుర ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఇటీవల భద్రాచలంలో చోటు చేసుకుంటున్న దుస్సంఘటనల పై ప్రజల్లో అవగాహన కల్పించేలా డిపో యూత్ విడుదల చేసిన " సేవ్ భద్రాచలం యూతనిపోస్టర్ ద్వారా అందిస్తున్న సందేశం సమయోచితమని, యువతను సరికొత్త దిశలో నడిపించే ప్రయత్నంగా ఇది నిలుస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కుంజా ధర్మారావు, సెయింట్ పాల్స్ అబ్రహాం, ఎస్.కే. అజీమ్ ఖాన్, తోటమల్ల బాలయోగి, అల్లాడి వెంకటేశ్వర రావు, జనసేన రాంప్రసాద్, అడ్వకేట్ కార్తిక్, పాయం రవి వర్మ, ఉబ్బా వేణు, మోకాళ్ళ వెంకన్న, పడిగె నాగేశ్వరరావు, కొరసా చిన్నబాబు దొర, డిపో శ్రీను, లాయర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే టోర్నమెంట్ నిర్వాహకులు, డిపో యూత్ సభ్యులు కుంజా సంతోష్, పందా అమృతరావు (అంబు), తాళ్ళ రమేష్, తాళ్ళ నాగరాజు, బోళ్ళ కృష్ణ, శీలం నాగరాజు, మున్నా, బత్తుల రమేష్, అనిల్, శాంత కుమార్, సున్నం వినోద్, తంబు, రాము, నరేందర్, బాలు, వినోద్, విజయ్, మల్లి, తాళ్ళ శివ, కణితి నవీన్, షేక్ మస్తాన్ వలి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# పోలింగ్ స్టేషన్ ల ముసాయిదా జాబితా....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),జనవరి 13,**తెలంగాణ మున్సిపాలిటిల చట్టం -2019లోని సెక్షన్ 11 ,12 ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారి చేసిన ఆదేశాలకు అనుగుణంగా, నగరపాలక సంస్థ, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని 60 డివిజన్ లకు సంభందించిన పోలింగ్ స్టేషన్ ల ముసాయిదా జాబితాను 13 జనవరి 2026 నాడు ప్రచురించడం జరిగినదని తెలియజేయడమైనది. పోలింగ్ స్టేషన్ ల ముసాయిదా జాబితాను నగరపాలక సంస్థ కొత్తగూడెం కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజినల్ కార్యాలయం అదనపు కలెక్టర్(ఎల్బిఎస్ ) కార్యాలయము, పోలింగ్ స్టేషన్స్, పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ లలో అందుబాటులో కలవని మున్సిపల్ కమీషనర్ నగరపాలకసంస్థ, కొత్తగూడెం వారు తెలియజేసినారు

# కల్లూరులో జనసేన రాజకీయ శంఖారావం

- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో స్పష్టమైన సంకేతాలు



**సి కె న్యూస్ ప్రతినిధి కల్లూరు:**మున్సిపాలిటీ ఎన్నికల సమరానికి జనసేన పార్టీ అధికారికంగా అడుగులు వేయడంతో కల్లూరు రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. కల్లూరు పట్టణంలోని స్వాగత్ రెస్టారెంట్‌లో ఖమ్మం జిల్లా జనసేన నాయకుడు జిల్లెళ్ల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జనసేన శ్రేణులతో కిటకిటలాడింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖమ్మం జిల్లా జనసేన ఇన్‌చార్జ్ మిర్యాల రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ---

"కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఈసారి జనసేన అభ్యర్థులు తప్పకుండా బరిలో ఉంటారు. ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి తీరుతాం" అని ధీమాగా ప్రకటించారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాయని, పాలనలో నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. ప్రజల సమస్యలను నేరుగా ప్రశ్నించే శక్తి జనసేనకే ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో జనసేన పార్టీ ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని స్పష్టం చేశారు.

సమావేశంలో మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలు, వార్డు స్థాయి కార్యాచరణ, ప్రజల్లోకి పార్టీని మరింత బలంగా తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. కార్యకర్తల్లో పోరాట స్ఫూర్తి నింపుతూ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో

బుర్రి లక్ష్మణ్, కిష్టం శెట్టి దుర్గా ప్రసాద్, తుమ్మా సాయి కిరణ్, బుర్రి ఫణి కృష్ణ, సందీప్, పెద్దబోయిన వంశీబండారు రామకృష్ణ, ఉత్తమ్, రాకేష్, విజయ్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కల్లూరులో జనసేన పార్టీ దూకుడు పెంచడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# విద్యుత్ డివిజన్, సబ్ డివిజన్ మార్పులను వినియోగదారులుగమనించండి.

- విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఏఈ శ్రీధర్.



**సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి :**కొత్త విద్యుత్ కనెక్షన్ కొరకు మీ సేవలో దరఖాస్తు చేసే వినియోగదారులు ఖమ్మం డివిజన్ బదులు మధిర డివిజన్ అని, పెద్దగోపతి సబ్ డివిజన్ బదులు బోనకల్ సబ్ డివిజన్ అని దరఖాస్తు చేసుకోవలసిందిగా మధిర బోనకల్ విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, చింతకాని ఏఈ చావా శ్రీధర్ విద్యుత్ వినియోగదారులకు తెలియజేసినారు. చింతకాని మండలం మధిరసబ్ డివిజన్

కు మార్చడం వలన కొన్ని మార్పులు జరిగినాయని, అదేవిధంగా ఈ క్రింది విధంగా టోల్ ఫ్రీ నెంబర్లు ఉంటాయని వారు తెలిపారు.

చింతకాని మండల విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి ఈ విధంగా సంప్రదించవచ్చు

టోల్ ఫ్రీ నెంబర్ - 1912

విద్యుత్ శాఖ వాట్సాప్ - 7901628348

ౕస్త్రఅజూఎఎశ్రీ యాప్ - కన్స్యూమర్ గ్రీవెన్స్.

# వేములకొండ గ్రామ ప్రజలకు మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలు పూల రాములు గౌడ్.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.

మండల ప్రజలకు వేములకొండ గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు.

ఎలాంటి చెడు సంఘటనలు జరగకుండా కుటుంబ సభ్యులతో పండుగ సంతోషంగా జరుపుకోవాలని మీడియా ద్వారా కోరినారు



# నిరుపేదకు సహాయం చేసిన మండెపూడి .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన నిరుపేద ఎడవెల్లి సైదులు కు నాగులవంచ గ్రామానికి చెందిన మండెపూడిమదన్ దుప్పట్లు ,పంచలు,కండువా పంపిణీ చేశారు .పాతర్లపాడు గ్రామస్తులు నిరుపేద విషయాన్ని మండెపూడి దృష్టికి తీసుకొని రాగా సహాయం అందించారు. గతంలో కూడా నిరుపేదలకు సహాయం చేసేవాడు.మండెపూడిని పలువురుఅభినందించారు.కార్యక్రమం లో తాళ్లూరి రాము,కందిమల్ల సైదులు, కాటబత్తినివీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాతర్లపాడు గ్రామంలో ఘనంగా మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం...



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని-ముదిగొండ మండలాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు పాతర్లపాడు గ్రామంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఓబినబోయిన లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపటం అభినందనీయమని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ పెంపొందుతుందని తెలిపారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, యువ క్రాంతి యూత్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన జట్టులు ఉత్సాహంగా కబడ్డీ పోటీలో పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# నేరడలో రైతులకు యూరియా పంపిణీ

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చింతకాని వారి ద్వారా మండల పరిధిలో నేరడ గ్రామంలో నూతన ఎరువుల సబ్ - సెంటర్ ను ఏర్పాటు చేశారు గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ ప్రారంభించినారు రైతులకు ఒక్కొక్కరికి రెండు చొప్పున ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఏవో సుమలత సొసైటీ సీఈవో శ్రీనివాసరావు ఏఈఓ జీపీవో వెంకటేష్ గ్రామ ఉప సర్పంచ్ కోట బాలేష్ వార్డు సభ్యుడు పుల్లయ్య గ్రామ రైతులు నున్న వీరయ్య మేడా బాబు అలిశ్వం వెంకయ్య గోవింద్రరావు రాగం లింగబాబు షేక్ ఉస్సేన్ షేక్ సుభాని పులిపాటి



లక్ష్మీపతి గోనుగుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో రోబోటిక్ మిషన్ ను ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి జలగం ప్రసాద్ లు

**హాజరైన పలువురు ప్రముఖులు**

**సి కె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్ళు, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళు, తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్),డాక్టర్ రేణుక లకు అభినందనలు తెలిపారు.

మోకాళ్ళు, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు. ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్ళు, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు. దింతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా, తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకు



రావడం సంతోషంగా ఉందన్నారు. లిరోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం, తక్కువ నొప్పి, వేగంగా కోలుకోవడం, దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు. మోకాళ్ళ మార్పిడి తో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పార నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్, భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి , గరికపాటి (ఆర్టీసీ) వెంకటేశ్వరరావు మరియు ప్రముఖ వైద్యులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఫోటోతో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను చిన్నమండవ గ్రామంలో ఆవిష్కరించిన చిన్నమండవ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు.

ఈ కార్యక్రమంలో, వార్డ్ మెంబెర్స్ కాశిమాల కిరణ్ కుమార్, గుండ్ల అనిల్, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్చగాని సీతయ్య (కిసాన్ సెల్ అధ్యక్షులు), ఆత్మకూరు రవి (సోషల్ మీడియా), గుండ్ల వెంకటేశ్వర్లు (మాజీ సర్పంచ్), కాసిమాల అశోక్, బండి శ్రీనివాసరావు, నిమ్మతోట పౌల్, పర్చగాని బ్రహ్మం, దోకుపర్తి సురేష్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.......

# నిరుపేదకు సహాయం చేసిన మండెపూడి .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన నిరుపేద ఎడవెల్లి సైదులు కు నాగులవంచ గ్రామానికి చెందిన మండెపూడిమదన్ దుప్పట్లు ,పంచలు,కండువా పంపిణీ చేశారు .పాతర్లపాడు గ్రామస్తులు నిరుపేద విషయాన్ని మండెపూడి దృష్టికి తీసుకొని రాగా సహాయం అందించారు. గతంలో కూడా నిరుపేదలకు సహాయం చేసేవాడు.మండెపూడిని పలువురుఅభినందించారు.కార్యక్రమం లో తాళ్లూరి రాము,కందిమల్ల సైదులు, కాటబత్తినివీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి,

- జిల్లా వ్యవసాయ అధికారి దెవకుమార్



**జనవరి 13 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం చందాయిపేట్ గ్రామ రైతు వెదికలో క్లస్టర్ వ్యవసాయ అధికారి భువనేశ్వరి నిర్వహిస్తున్నటువంటి ఫార్మా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా లోని అన్ని గ్రామాల రైతులు, ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వంటి పథకాలు రైతులకు చేరాలంటే రైతులు కచ్చితంగా ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు చేసుకుని వారికి ప్రభుత్వ పథకాలు వర్తించబడవని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, క్లస్టర్ వ్యవసాయ అధికారి భువనేశ్వరి, గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ పబ్బునాగేష్ గుప్తా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు మకర సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు.

- లింగరాజు పెల్లి మాజీ సర్పంచ్.
- బొడ్డుపెల్లి ఉమాదేవి కృష్ణ.



**. సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 13.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో బొడ్డు పెల్లి ఉమాదేవి కృష్ణ మీడియాతో మాట్లాడుతూ.
మండల ప్రజలు మకర సంక్రాంతి కనుమ పండుగను కుటుంబ సభ్యులతో మంచి వాతావరణంలో జరుపుకోవాలని.
మకర. సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు మీడియా ద్వారా తెలిపినారు.

## నాగులవంచ గ్రామంలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు డిప్యూటి సీఎం నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షల సందేశంతో ఉన్న కార్డుల అందచేశారు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సందేశం తో ముద్రించిన కార్డులు నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి చేతుల మీదగా లబ్ధిదారులకు అందచేశారు
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిమత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ ,మాజీ సర్పంచ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంభం వీరభద్రం వార్డు సభ్యులు ,చెట్టిపోగు నరేష్, గంథం ఇందిర , కాసాని బాలు ,అనగాని జానకి , గురిజాల జయ.
లైన్ ఇనస్పెక్టర్ సుర్య మోహన్ ,లైన్ మన్ కిషోర్ ,ఆశోక్, రమేష్. కాంగ్రెస్ నాయకులు నారగాని శ్రీనివాసరావు,అలస్యం బసవయ్య, వెచ్చ మంగయ్య , సిలివేరు సైదులు ,నెల్లూరి రమేష్ ,అలస్యం శ్రీను, కిలారి చంద్రశేకర్ ,అనగాని శ్రీను , గంథం కృష్ణ , గ్రామస్తులు మాగం కొండలు ,మద్దినేని వెంకటేశ్వరాలు ,అంబటి నాగేశ్వరావు , పంచాయతి సిబ్బంది పాల్గున్నరు.


## మేదర్ బజార్లో ఘనంగా ముగ్గులు పోటీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 13,**నాలుగో వార్డులో రేపాక సాయి అఖిల్, త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు.. ముగ్గుల పోటీలో మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు.తమ తమ ఆలోచన విధానాలతో అందంగా ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమంలో గెలిచిన విజేతలకు భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా మరియు భద్రాచల సర్పంచ్ పూనం కృష్ణ భద్రాచల పట్టణ ఎస్సై స్వప్న మరియు నాలుగో వార్డ్ మెంబర్ బండారు శరత్ మరియు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రేపాక సాయి అఖిల్ సందీప్ త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో బహుమతులు బహుకరించారు...

## చిన్నమండవ గ్రామంలో గృహ జ్యోతి పథకం లబ్దిదారులకు డిప్యూటి సీఎం నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షల సందేశంతో ఉన్న కార్డుల అందచేశారు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సందేశం తో ముద్రించిన కార్డుల అందచేసే కార్యక్రమని గ్రామ సర్పంచ్ పర్సా రామచంద్రరావు అద్యక్షతన విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.
ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ, చిన్నమండవ గ్రామంలో మొత్తం 485 కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని చింతకాని మండల వ్యాప్తంగా 11200 మంది లబ్దిదారులకు లబ్ది చేకూరు తుందని ప్రబుత్వం నెలకు 42 లక్షలకు పైగ ఖర్చు చేస్తుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టి ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతో గ్రామ ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం పూర్తిగా తగ్గిందన్నారు. ఈ పథకం వల్ల గ్రామ ప్రజలు ఆర్థికంగా ఊరట పొందుతు న్నారని ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజారంజకా పథకాలు ప్రబుత్వం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.
ఉచిత బస్ సౌకర్యం ,విద్యుత్ బిల్లుల భారం లేకపోవడంతో కుటుంబ అవసరాలు, ఆరోగ్యం, విద్యపై ఖర్చు చేయగలుగు తున్నామని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ ఆనంద్ , ఏఈ శ్రీధర్ , గ్రామ సర్పంచ్ రామ చంద్రరావు ఉప సర్పంచ్ తంగిరాల మాధవి, గ్రామ సెక్రటరీ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు పరసగాని వెంకట రాములు, వార్డు సభ్యులు గుండ్ల అనిల్, బేబీ రాణి, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆత్మకురి రవికుమార్, సేవాదళ్ అధ్యక్షుడు పర్చాగాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్ని అరికట్టాలి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



**జనవరి 13 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట / ప్రయాణం చేసే సమయంలో రోడ్డు నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్ట వచ్చని తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రం మసాయిపేట రైతు వెదిక వద్ద తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బైక్ పై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు.ప్రతి బండి కి ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపితే ప్రమాదాలకు గురవుతారని దానివల్ల కుటుంబం రోడ్డున పడుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ జ్ఞాన జ్యోతి,చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి,ఎస్ ఐ 2 బిక్య నాయక్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ నాయకులు వార్డు సభ్యులు, పోలీసుసిబ్బంది, హెల్త్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.


# నాలుగోసారి వాత తప్పదు!



- ఒళ్లంతా విషం నింపుకొని బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూస్తున్నారు
- అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి పొంగులేటి
- అశ్వారావుపేటలో కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో బీ ఆర్ ఎస్ పార్టీ పై ధ్వజం

**సికె న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట :** అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.
అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## అభివృద్ధి...సంక్షేమాలకు సమ ప్రాధాన్యత : మంత్రి పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి అశ్వారావుపేట :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.
మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1.50 కోట్లతో మున్సిపల్ మార్కెట్ భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మున్సిపాలిటీ కార్యాలయ భవనానికి కూడా శంకుస్థాపన చేశారు. దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తోందన్నారు. సమ్మక్క – సారలమ్మ మహాజాతర ఈ నెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలిని అనుసరిస్తూ మేడారం ఆలయాన్ని రాతి నిర్మాణాలతో అభివృద్ధి చేస్తున్నామని, ఇవి మరో 200 సంవత్సరాలు నిలిచేలా రూపకల్పన చేసినట్లు చెప్పారు.
ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానుండగా, 19న అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు కళాజాత.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మంగళవారం నాడు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్ష్యరాస్య కార్యక్రమాన్ని కళాజాత కార్యక్రమం బ్యాంకు మేనేజర్ ఎస్ కృష్ణ రెడ్డి నిర్వహించారు.బ్యాంకు అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నా ఇన్స్యూరెన్స్ సౌకర్యాలను ఖాతా దారురులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కళాజాత కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య మరియు రైతులు,బ్యాంక్ ఖాతాదారులు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు

## ఒకే ఇంట్లో రెండు ప్రభుత్వ ఉద్యోగాలు



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి మచ్చగిరి కుమార్తె కుమారుడు కృషి పట్టుదలతో వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులయ్యారు. గతేడాది కుమార్తె పూజ నర్సింగ్ ఆఫీసర్ గా ఎంపికై విధులు నిర్వహిస్తుండగా, నిన్న జరిగిన ల్యాబ్ టెక్నీషియన్ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో కుమారుడు లోడి గణేష్ నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఇలా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ...

## వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి




**జనవరి 13 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట ఎన్ హెచ్ 44 రోడ్డు లో గల స్మశాన వాటిక సమీపంలో రెడ్డిపల్లి బ్రిడ్జి పైన నిజామాబాద్ వైపు నుండి హైదరాబాదు వైపు వెళ్తున్న, ఒక గుర్తు తెలియని వ్యక్తి డివైడర్ ను దాటుతుండగా, గుర్తు తెలియని వాహనం డి కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు, విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,అతని వయస్సు సుమారు 50 నుంచి 55 వరకు ఉంటుందని తెలిపారు,

## వెంకటేశ్వర స్వామి వారికి కేజీ వెండి కిరీటం బహుకరణ



**అనకాపల్లి, సి కే న్యూస్ జనవరి 13:** విజయవాడ వాస్తవ్యులు దేముని గుమ్మం వెంకటేశ్వర స్వామి కి కేజీ వెండి కిరీటం బహుకరణ చేసారు. అనకాపల్లి పట్టణం దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి కి, విజయవాడ వాస్తవ్యులు అడ్డూరి శ్రీనివాసరావు దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం దేవాలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని, ఒక కేజీ వెండి కిరీటం స్వామివారికి అలంకరణ నిమిత్తం ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాదికారి బి.మురళీకృష్ణ లకు అందజేశారు. వెండి కిరీటాన్ని దేవాలయం అర్చకులు స్వామివారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెండి కిరీటం తాలూకా వివరాలను ఆలయ రికార్డుల్లో నమోదు చేసి రిసిప్ట్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెండి కిరీటాన్ని అర్చకులకు అందింజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, అర్చకులు పులకడం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నేడు ఉపమాకలో గోదాదేవి వార్షిక కళ్యాణం





**నక్కపల్లి, సి కే న్యూస్ జనవరి 13:** ఉత్తరాంధ్రలో ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక శ్రీ వేంకటేశ్వర స్వామి ధనుర్మాస అధ్యయనోత్సవంలో భాగంగా నేడు గోదాదేవి, రంగనాథ స్వామి వార్షిక కళ్యాణం వైభవంగా జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపమాకలో స్వయం వ్యక్తంగా వెలిసిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి ఆలయ ధనుర్మాస అధ్యయనోత్సవంలో భాగంగా భోగి పండగను పురస్కరించుకుని గోదాదేవి రంగనాథ స్వామి ల వార్షిక కళ్యాణం జరిపించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. దీనిలో భాగంగా మూడు రోజుల నుండి అమ్మవారికి పుష్ప తోటలో ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో స్వామివారి వాహన వెనుక తిరువీధి సేవలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. అలాగే గరుడాద్రి పర్వతం సమీపంలో పుష్ప తోటలో ఉన్న రాతి మండపంలో బుధవారం ఉదయం గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అర్చనలు నిర్వహించి 11.30లకు వేలాది మంది భక్తుల నడుమ గోదా రంగనాథ స్వామి వార్షిక కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని భక్తులందరూ హాజరై కళ్యాణాన్ని తిలకించి గోదాదేవి రంగనాథ స్వామి ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## ఆంజనేయ వాహనం పై శ్రీనివాసుడు





**నక్కపల్లి, సి కే న్యూస్ , జనవరి 13:** ఉత్తరాంధ్రా లో మరో తిరుపతి గా పేరొందిన ప్రాచీన పుణ్య క్షేత్రం ఉపమాక శ్రీనివాసుడు మంగళవారం ఆంజనేయ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ధనుర్మాసపు అధ్యయనోత్సవాలలో భాగంగా గరుడాద్రి పర్వతంపై వెలసిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూల విరాట్ కు, కొండ దిగువున ఉన్న క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదచార్యులు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ఆంజనేయ వాహనం పైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింప చేసి ఉపమాక మాడ వీదుల్లో తిరువీధి సేవ నిర్వహించారు.

తిరువీధి సేవ తరువాత గోదాదేవి అమ్మవారి సన్నిధిలో విశేష ప్రసాద నివేదనలు, తీర్థ గోష్టి, భక్తులు అందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు.

అధ్యయన ఉత్సవాలలో భాగంగా సాయంత్రం కూడా స్వామి వారికి తిరువీధి సేవలు యధా విధిగా జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.

# ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు

- బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి ధ్వజం
- సత్తుపల్లిలో 81 మంది నూతన సర్పంచులకు ఘన సన్మానం



**సికె న్యూస్ ప్రతినిధి సత్తుపల్లి :** పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

– గులాబీ నేతలకు మైండ్ బ్లాక్ అయ్యింది

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

– మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి!

గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్న హెచ్చరికలు ప్రజల ముందు సాగవు. గతంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సరిచేసి, శాస్త్రీయంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పొట్టలో పెట్టుకుని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి నాంది అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హరి సహస్రకు పుష్పాలంకరణ వేడుక వేద శౌర్య పంచె కట్టు వేడుక లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరిదు రామకృష్ణ గౌడ్

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామం సర్పంచ్ వత్సవాయి పద్మ ష % వత్సవాయి జానకి రాములు అల్లుడు అలవాల నారాయణ సతీమణి కవిత కూతురు కుమారుడు హరి సహస్ర మరియు వేద శౌర్య కు పంచె కట్టు వేడుక లు ఖమ్మం లో మంచి కంటి భవనం లో జరిగినవి . వేడుకల్లో పాల్గొని చిన్నారులు ను ఆశీర్వదించిన. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్ పర్సగాని తిరుపతిరావు డీలర్ రిపోర్టర్ వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు






# చింతకాని జడ్పీ హైస్కూల్ సెంటర్లో, 2026, వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని గ్రామంలో జడ్పీ హైస్కూల్ సెంటర్లో. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కు. మరియు. అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క . ఫోటోలతో ముద్రించబడిన2026. నూతన సంవత్సర క్యాలెండర్. ఖమ్మం జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్. ఆవిష్కరించినారు.. వారు మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన రైతు సోదరులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఈ నూతన సంవత్సరం లో గడపాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ మజీద్, మత్తేపల్లి ఏఎంసీ డైరెక్టర్ ఎస్కే కాసిం, మండల టిడిపి నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ కమిటీ మెంబర్స్, కొమ్మిని రామారావు, వెంకటనారాయణ, వడ్రానపు రామయ్య, తేనె పరుశురాం, తూము తిరపయ్య, ఇప్పట్ల జనార్ధన్, రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పోలీసు పరేడ్ గ్రౌండులో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు.

- వేడుకల్లో సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది.
- విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.

**విజయనగరం, సి కే న్యూస్ :** జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో సంక్రాంతి సంబరాలు – 2026 ను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సతీమణి ఎ.ఆర్.రూపా నాయుడు ముఖ్య అతిధిగా హాజరై, సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. సంక్రాంతి సంబరాల్లో పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు పోలీసు కుటుంబాలను కూడా భాగస్వాములను చేసి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. మహిళా పోలీసు ఉద్యోగులు, పోలీసు కుటుంబ మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ – సంక్రాంతి వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కలయికతో సంక్రాంతి నిర్వహించు కోవాలనే సదుద్దేశంతో పోలీసు పరేడ్ గ్రౌండులో సంక్రాంతి సంబరాలు 2026 ను నిర్వహించు కున్నామన్నారు. ఈ వేడుకల్లో పోలీసు అధికారులు, సిబ్బంది, హెూంగార్డ్స్, మినిస్టీరియల్ స్టాఫ్ వారి కుటుంబ సభ్యులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం శు భపరిణామమన్నారు. సంక్రాంతి పండగ అన్నది ఒక మతానికి, కులానికి చెందిన పండగ కాదని, వ్యవయసాయదారులు కష్టించి పండించిన పంట చేతికి రావడం, సిరి సంపదలు, ఆదాయం చేతికి అందడంతో, కుటుంబ సభ్యులతో తమ ఆనందాన్ని పంచుకుంటూ, జరుపుకొనే వేడుకని అన్నారు. ప్రజలు పండగ పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, పోలీసులకు సహకరించి పండగని సహృద్భవ వాతావరణంలో జరుపు కోవాలని సూచించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసు కుటుంబ సభ్యులకు, పాత్రికేయులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సతీమణి ఎ.ఆర్. రూపా నాయుడు మాట్లాడుతూ – సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కి, ఏర్పాట్లులో భాగస్వామ్యు లైన ఇతర అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్రాంతి సంబరాలను పోలీసు కుటుంబాలతో కలిసి ఒకే వేదిక మీద జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. హెూదాలకు అతీతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పోలీసు కుటుంబాలు ఎంతో ఆనందంగా సొంత కుటుంబ సభ్యుల్లాగ కలిసిపోయి, ఆహ్లాదకరమైన వాతావరణంలో వేడుకలను జరుపుకున్నారన్నారు. ఈ సంక్రాంతి స్మృతులతో కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరిన్ని మంచి కార్యక్రమాలను నిర్వహించుకొని, పోలీసులంతా ఒకే కుటుంబం అన్న సద్భభవ వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరూ క్షేమంగా, సురక్షితంగా తిరిగి వారి ఇండ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం, జిల్లా ప్రజలకు, పోలీసు కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా పోలీసు ఉద్యోగినులకు, పోలీసు కుటుంబాల మహిళలకు ప్రత్యేకంగా రంగోలి మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించారు. పోలీసుశాఖలో పనిచేస్తున్న మహిళలు, పోలీసు కుటుంబాలకు చెందిన మహిళలు, హెూంగార్డ్సు వారి పిల్లలు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, భోగి, సంక్రాంతి, కనుమ పండగను ప్రతిబింబించే విధంగా ముగ్గలు వేసి, తమ సృజనాత్మకతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. విధి నిర్వహణలో భాగంగా ఎల్లప్పుడు ఖాకీ యూనిఫారం ధరించే పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలసి తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించి, వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. సంబరాల్లో హరిదాసు కీర్తనలు, బసవన్న విన్యాసాలు, కోలాట ప్రదర్శన, భరత నాట్యాలు, సంక్రాంతి గీతాలు అందరిని ఎంతగానో అలరించాయి. పోలీసు పిల్లలు గాలి పటాలు ఎగురవేసి, ఆనందంతో కేరింతలు వేసి, సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా గడిపారు. అనంతరం, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఆయన సతీమణి ఎ.ఆర్.రూపా నాయుడు, కుటుంబ సభ్యులతో కలిసి భోగి మంట వెలిగించారు. అనంతరం, ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్, లెమన్ అండ్ స్పూన్, టగ్ ఆఫ్ వార్, పాటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎస్పీ సతీమణి ఎ.ఆర్.రూపా నాయుడు బహుమతులను ప్రదానం చేసారు. ఈ సంక్రాంతి సంబరాల్లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎన్.రాఘవులు, జి.భవ్య రెడ్డి, ఆర్.వీరకుమార్, పి.నారాయణరావు, ఇ.కోటిరెడ్డి, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పెద్ద సంఖ్యలో పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శుభక్రాంతి

సూర్యుడు ఒక రాశి నుంచి మరొక రాశికి మారడాన్ని 'సంక్రమణం' అంటారు. అలా మకర రాశిలో ప్రవేశించే శుభ సందర్భం... మకర సంక్రమణం. ఆ రోజు నుంచే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభంఅవుతుంది. సంక్రాంతి అనే పదంలో 'సం' అంటే శుభం, 'క్రాంతి' అంటే పరివర్తన లేదా విప్లవం. 'సంక్రాంతి' అంటే శుభ పరివర్తన కలిగే రోజు.

సకల జీవరాశికి ప్రాణాధారం సూర్యుడు. ఆయన అనుగ్రహం లేకపోతే ప్రాణికోటికి మనుగడ లేదు. కాబట్టి ఆయనకు నిరంతరం మనం కృతజ్ఞతలు తెలుపుకొంటూ ఉండాలి. మకర సంక్రాంతి రోజున... అప్పటివరకూ దక్షిణంవైపు ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకొని ఉత్తరంవైపు సంచారం ఆరంభిస్తాడు. సూర్యుడి గమనం మారడం వల్ల వాతావరణంలో మార్పులు సంభవిస్తాయి. సూర్యుడు నిరంతరం జ్వలిస్తూ సమస్త విశ్వానికి మేలు చేకూరుస్తాడు. అందరికీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడు. ఇదంతా చేసేది తానే అనుకోకుండానే... దీన్నంతటినీ ఆయన నిర్వహిస్తాడు. ఈ గుణాలను మనలో పెంపొందించుకుంటే అహంకారానికి తావు ఉండదు.





## సమతుల్యత కావాలి...

మకర సంక్రాంతి విశిష్టమైన పండుగ. పండిన పంటలు ఇంటికి చేరే సమయంలో... నిర్వహించుకొనే వేడుక. మనకు ఆహారాన్ని ప్రసాదించే నేల తల్లికి కృతజ్ఞతలు తెలుపుకొనే సందర్భం. మిగిలిన పండుగలన్నిటినీ మనం చంద్రుడి గమనం ఆధారంగా... చాంద్రమాన పద్ధతిలో జరుపుకొంటాం. కానీ సంక్రాంతి సూర్య గమనం ఆధారంగా, సౌరమానం ప్రకారం జరుపుకొనే పండుగ. సూర్య చంద్రుల గమన ప్రభావం మనమీద బాహ్యపరంగానే కాదు... మన అంతర్గత సూక్ష్మ శరీర వ్యవస్థ మీద కూడా ఉంటుంది. మనలో ఎడమవైపు ఇడానాడి అంటే చంద్రనాడి, కుడివైపు పింగళనాడి అంటే సూర్యనాడి ఉంటాయి. సూర్యనాడి క్రియా శక్తిని, చంద్రనాడి ఇచ్ఛాశక్తిని సూచిస్తాయి. మనం మన శక్తికి మించిన పని చేసినప్పుడు లేదా అతిగా ఆలోచిస్తున్నప్పుడు... కుడిపార్శ్వం మీద... అంటే సూర్యనాడి మీద భారం పడుతుంది. అలాగని ఏ పనీ చేయాలనే కోరిక లేకుండా, ఎప్పుడూ సోమరితనంతో ఉండేవారిలో ఎడమ పార్శ్వానికి అంటే చంద్రనాడికి సమస్యలు వస్తాయి. ధ్యానం ద్వారా సూర్యనాడిని, చంద్రనాడిని సమతుల్య స్థితిలో ఉంచుకోవాలి. ఇది సహజయోగ ధ్యానం ద్వారా సాధ్యమవుతుంది.

## ఆప్యాయతను పంచే సంకేతం

మన దేశంలోని పలు రాష్ట్రాల్లో, ప్రత్యేకించి పల్లె ప్రాంతాల్లో సంక్రాంతిని ప్రధానమైన పండుగగా ఘనంగా నిర్వహిస్తారు. మొదటిరోజున భోగి, రెండోరోజున మకర సంక్రాంతి, మూడో రోజున కనుమ పండుగలను జరుపుకొంటారు. ఏడాదంతా కష్టపడి పండించిన ధాన్యం సంక్రాంతి సమయానికి పొలాల నుంచి ఇళ్ళకు చేరుకుంటుంది. ధాన్య లక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి గుమ్మాలను మామిడి తోరణాలతో, పూల దండలతో అలంకరిస్తారు. వాకిళ్ళలో అందమైన రంగవల్లులు దిద్దుతారు. ఆ ముగ్గులలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. కొత్త బియ్యంతో పొంగలి చేసి, నైవేద్యాలు పెడతారు. అందుకే ఈ పండుగను 'పొంగల్' అని కూడా పిలుస్తారు. సంక్రాంతి పండుగ రోజున చాలా రాష్ట్రాల్లో నువ్వులు, బెల్లంతో పిండి వంటలు చేస్తారు. ఇది ఎంతో శాస్త్రీయమైన సంప్రదాయం. సూర్యరశ్మిలోని అతి ఉష్ణం కోపాన్ని పెంచుతుంది, దానివల్ల మాటల్లో కరుకుదనం ఏర్పడుతుంది. కాబట్టి తియ్యని బెల్లాన్ని నువ్వులతో కలిపి ఇతరులకు పంచడం వల్ల ఆత్మీయత పెరిగి, మాటల్లో మాధుర్యం వెల్లివిరుస్తుందని పెద్దలు చెప్పారు. అంటే ఇతరులకు ఆప్యాయతను పంచే ఒక సంకేతం ఇది. జానపద కళా సంప్రదాయాలైన గంగిరెద్దుల ఆట, హరిదాసుల కీర్తనలు లాంటివి ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయి. కనుమ రైతులకు అత్యంత ప్రీతిపాత్రమైనది. కృషి వ్యవస్థకు మూలాధారమైన పశువులకు కృతజ్ఞతతో పూజలు చేయడం ఆనవాయితీ. మన శరీరం పంచభూతాలతో నిర్మితమైనది కాబట్టి... సహజయోగ సాధన ద్వారా మనం సమతుల్య స్థితిలో ఉంటూ, ప్రకృతితో మమేకం కావాలి. ప్రకృతి ధర్మాలను అనుసరించాలి. మనలో ఆధ్యాత్మికతను అభివృద్ధి చేసుకోవాలి.

# సంక్రాంతి రుచులు



సంక్రాంతి పండక్కి మనం అరిసెలు, సకినాలు, నువ్వుల ఉండలు లాంటి ఎన్నో రకాల పిండి వంటలు చేసుకుంటూ ఉంటాం. మనలాగే ఇతర రాష్ట్రాలవారు కూడా ప్రత్యేకమైన సంప్రదాయ వంటలు చేస్తుంటారు. వాటిలో కొన్ని మీకోసం...

## దాల్ బాఫ్లా (మధ్యప్రదేశ్)

**కావాల్సిన పదార్థాలు**

కంది పప్పు- ముప్పావు కప్పు, పసుపు- ఒక చెంచా, ఉప్పు- తగినంత, సన్నగా తరిగిన టమాటా ముక్కలు- అర కప్పు, గోధుమ పిండి - ఒకటిన్నర కప్పులు, బొంబాయి రవ్వ- అర కప్పు, బేకింగ్ సోడా- అర చెంచా, చక్కెర- అర చెంచా, పెరుగు- అర కప్పు, నెయ్యి- పది చెంచాలు, జీలకర్ర- రెండు చెంచాలు, వాము- ఒక చెంచా, ఇంగువ- పావు చెంచా, అల్లం తరుగు- ఒక చెంచా, వెల్లుల్లి తరుగు- ఒక చెంచా, పచ్చి మిర్చి- రెండు, కారం- అర చెంచా, నిమ్మ రసం- ఒక చెంచా, కొత్తిమీర- కొద్దిగా

### తయారీ విధానం

ఒక గిన్నెలో కంది పప్పును తీసుకుని శుభ్రంగా కడిగి నిండా నీళ్లు పోసి పావుగంటసేపు నానబెట్టాలి. స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో నానిన కందిపప్పు, అర చెంచా పసుపు, తగినంత ఉప్పు, టమాటా ముక్కలు వేసి మూడు కప్పుల నీళ్లు పోసి మూతపెట్టాలి. అయిదు విజిల్స్ వచ్చేవరకు ఉడికించి స్టవ్ మీద నుంచి దించాలి. ఆవిరి మొత్తం పోయాక మూత తీసి పప్పును గరిటెతో మెత్తగా మెదపాలి. స్టవ్ మీద చిన్న గిన్నెపెట్టి మూడు చెంచాల నెయ్యి వేసి కరిగించాలి. అందులో ఒక చెంచా జీలకర్ర, ఇంగువ, అల్లం తరుగు, వెల్లుల్లి తరుగు, పచ్చిమిర్చి ముక్కలు, చిటికెడు పసుపు, కారం వేసి.. ఈ పోపు మిశ్రమాన్ని పప్పులో కలపాలి. చివరగా నిమ్మరసం, కొత్తిమీర తరుగు కూడా వేసి కలిపి మూతపెట్టి ఉంచాలి. వెడల్పాటి గిన్నెలో గోధుమ పిండి, బొంబాయి రవ్వ, తగినంత ఉప్పు, బేకింగ్ సోడా, చక్కెర, పెరుగు వేసి చెంచాతో బాగా కలపాలి. స్టవ్ మీద గిన్నె పెట్టి రెండు చెంచాల నెయ్యి వేసి కరిగించాలి. అందులో ఒక చెంచా జీలకర్ర, అర చెంచా పసుపు, వాము వేసి అవి వేగిన తరువాత గోధుమపిండి మిశ్రమంలో పోసి బాగా కలపాలి. ఆపైన పిండిలో కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుంటూ ముద్దలా కలపాలి. దీనిపైన తడిగుడ్డ కప్పి పావుగంటసేపు నాననివ్వాలి. తరువాత పిండిని చిన్న ముద్దలుగా చేసి మధ్యలో నొక్కి బిళ్లల మాదిరి చేయాలి. స్టవ్ మీద పెద్ద గిన్నె పెట్టి సగానికిపైగా నీళ్లు పోసి మరిగించి ఆపైన పిండి బిళ్లలు వేసి పావుగంటసేపు ఉడికించాలి. బిళ్లలు పైకి తేలిన తరువాత వాటిని పళ్ళెంలోకి తీయాలి. స్టవ్ మీద పాన్ పెట్టి మూడు చెంచాల నెయ్యి వేసి కరిగించాలి. తరువాత ఉడికించిన పిండి బిళ్లలు పరిచి పైన మూత పెట్టాలి. వీటిని చిన్న మంట మీద రెండువైపులా ఎర్రగా వేయించి పళ్లెంలోకి తీయాలి. ఇలా తయారుచేసిన బాఫ్లాలను నెయ్యి, పప్పుతో వేడి వేడిగా సర్వ్ చేయాలి.

## ఆటెకి పిన్ని (పంజాబ్)

**చీకావాల్సిన పదార్థాలు**

బాదాం- 50 గ్రా, జీడిపప్పు- 50 గ్రా, వాల్‌నట్స్- 50 గ్రా, కిస్‌మిస్‌లు- 50 గ్రా, గోధుమ పిండి- 300 గ్రా, నెయ్యి- 200 గ్రా, గోంద్- 100 గ్రా, కర్బూజ గింజలు- 50 గ్రా, శొంఠి- 10 గ్రా, యాలకుల పొడి- 5 గ్రా, చక్కెర పొడి- 200 గ్రా

### తయారీ విధానం

గోంద్ పలుకులను మిక్సీలో వేసి మెత్తని పొడిలా చేయాలి. బ్లెండర్‌లో బాదాం, జీడిపప్పు, వాల్‌నట్స్, కిస్‌మిస్‌లు వేసి కచ్చాపచ్చాగా బ్లెండ్ చేయాలి. స్టవ్ మీద వెడల్పాటి గిన్నె పెట్టి అందులో నెయ్యి, గోధుమ పిండి వేసి బాగా కలుపుతూ చిన్న మంట మీద దోరగా వేయించాలి.

తరువాత గోంద్ పొడి, కర్బూజ గింజలు వేసి కలపాలి. ఆపైన డ్రై ఫ్రూట్స్ పొడి, శొంఠి పొడి, యాలకుల పొడి వేసి కలిపి అయిదు నిమిషాలు వేయించి స్టవ్ మీద నుంచి దించాలి. ఈ మిశ్రమం చల్లారిన తరువాత అందులో చక్కెర పొడి వేసి కలిపి లడ్డూలు చుట్టాలి. ఇలా తయారుచేసిన ఆటె కి పిన్ని పది రోజుల వరకు నిల్వ ఉంటుంది.

## గిలా పిఠా (అసోం)

**కావాల్సిన పదార్థాలు**

బియ్యప్పిండి- ఒక కప్పు, బెల్లం తురుం- ముప్పావు కప్పు, మంచినీళ్లు- పావు కప్పు, బేకింగ్ సోడా- చిటికెడు, యాలకులు- మూడు, నెయ్యి- ఒక చెంచా, నూనె- డీప్ ఫ్రైకి తగినంత


### తయారీ విధానం

స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి బెల్లం తురుం వేసి మంచినీళ్లు పోసి కరిగించాలి. బెల్లం కరిగిన తరువాత బేకింగ్ సోడా వేసి కలిపి మరో వెడల్పాటి గిన్నెలోకి వడబోయాలి. అందులో యాలకుల పొడి, నెయ్యి, బియ్యప్పిండి వేసి ఉండలు లేకుండా మెత్తగా కలపాలి. అరచేతికి కొద్దిగా నూనె రాసుకుని కొద్ది కొద్దిగా పిండిని తీసుకుంటూ గుండ్రని బిళ్లల్లా చేయాలి. ఈ బిళ్లలను ఒక పళ్లెంలో పేర్చి అవి ఆరిపోకుండా పైన తడిగుడ్డ కప్పాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి నూనె పోసి వేడిచేయాలి. అందులో కొన్ని కొన్ని బిళ్లలు వేస్తూ చిన్న మంట మీద రెండు వైపులా దోరగా వేయించి పళ్లెంలోకి తీయాలి. ఇవి పైన కరకరలాడుతూ లోపల మెత్తగా ఉంటాయి.



# ముగ్గులు ఎందుకంటే..

ప్రాణికోటికి ప్రత్యక్షంగా కనిపిస్తూ, వెలుగును అనుగ్రహించే దైవం సూర్యుడు. ఈ సృష్టి మనుగడకు ఆయనే మూల కారకుడు. దివాకరుడికి స్వాగతం పలుకుతూ చేసుకునేదే సంక్రాంతి పండుగ. ధనుర్మాసం నుంచి సంక్రాంతి శోభ మొదలవుతుంది. దక్షిణాయనం, ఉత్తరాయణం సంధికాలం ఈ ధనుర్మాసం. రానున్న ఉత్తరాయణ పుణ్య కాలానికి ఆరంభ సూచకంగా, ప్రత్యక్ష నారాయణుడికి ఆహ్వానం పలుకుతూ ముంగిళ్లను ముగ్గులతో అలంకరించే సంప్రదాయం ఏర్పడింది. తొలి సంధ్య వేళలో లేలేత సూర్యకిరణాలు వాకిట్లో విస్తృతంగా ప్రసరిస్తాయి. ఈ సమయంలో ముగ్గులు వేయడం వల్ల ఆరోగ్యానికి అవసరమయ్యే సూర్యశక్తి లభిస్తుంది. అంతేకాదు, నడుం వంచుతూ, కూర్చుంటూ, లేస్తూ, చేతులు ఆడిస్తూ ముగ్గు పెట్టేక్రమంలో శారీరక వ్యాయామం కూడా జరుగుతుంది.




ముఖ్యంగా చలి అధికంగా ఉండే ధనుర్మాసంలో సూర్యకాంతి చాలా అవసరం. ఈ మేరకు సంక్రాంతి వేళ ముగ్గులు పెట్టే సంప్రదాయం తప్పనిసరి చేశారు మన పెద్దలు. ముంగిలిని నిర్మల ఆకాశానికి ప్రతీకగా భావిస్తారు. ముగ్గుకోసం వేసే చుక్కలను నక్షత్రాలుగా, వాటిని కలుపుతూ వేసే గీతలు ఖగోళంలో మార్పులుగా భావిస్తారు. ముగ్గు కేంద్రకాన్ని సూర్యుడికి సంకేతంగా చెబుతారు. సంక్రాంతి నాడు సూర్యభగవానుణ్ని ఆహ్వానిస్తూ రథం ముగ్గును విధిగా వేస్తారు. ఇలా ముగ్గుల వెనుక ప్రాధాన్యాన్ని తెలియజేశారు మన పెద్దలు. అంతేకాదు, వాకిట్లో పేడనీళ్లతో చల్లే కళ్లాపి క్రిమికీటకాలకు విరుగుడుగా పని చేస్తుంది. ముగ్గుపిండి కూడా అందుకు తోడ్పడుతుంది.

# వాట్ నెక్స్ట్ హీరో అంటే అన్సర్ ఇదే!

హిట్ మెషిన్ అనీల్ రావిపూడి తదుపరి హీరోపై అప్పుడే చర్చ మొదలైంది. అనీల్ ఏ స్టార్ హీరోని డైరెక్ట్ చేస్తాడు? ఏ హీరో డేట్లు ఇస్తాడు? ఎలాంటి సినిమా చేస్తాడు? ఎప్పుడు మొదలు పెడతాడు? అన్న దానిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. తాజాగా వీటిలో కొన్నింటిపై క్లారిటీ వచ్చేసింది. అనీల్ ఫలనా హీరోతోనే సినిమా చేయాలని ఇంకా డిసైడ్ అవ్వలేదు. తాను సిద్దం చేసుకున్న కథకు అప్పటికి ఏ హీరో ఖాళీగా ఉంటాడో చూసుకుని..ఆ స్టోరీ అతడి కి సెట్ అవుతుందంటే? ముందుకెళ్లిపోవడమే అన్నాడు. స్టోరీల పరంగా చూసుకుంటే? తనకు బాగా పట్టున్న జానర్లోనే సినిమా చేస్తాడు తప్ప ప్రయోగాలకు వెళ్లనన్నాడు.అనీల్ తో సినిమా అంటే అతడి సక్సెస్ ట్రాక్ చూసి ఏ స్టార్ హీరో అయినా ముందుకొస్తాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ హీరోలు ఖాళీగా ఉండాలి. అప్పుడే అది సాధ్యయమవుతుంది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్లు అంతా బిజీగా ఉన్నారు. వాళ్లెవ్వరికీ అనీల్ తో పనిచేసే సమయం లేదు. మరో ఏడాదిన రెండేళ్లపాటు ఇదే సన్నివేశం ఉంటుంది. సీనియర్ హీరోలు వెంకటేష్, బాలకృష్ణ, చిరంజీవిలతో ఇప్పటికే పని చేసారు. ఇప్పట్లో వాళ్లతో మరో సినిమా చేసే అవకాశం లేదు. వీళ్లలో మిగిలిన సీనియర్ ఎవరైనా ఉన్నారా అంటే కింగ్ నాగార్జున ఒక్కరే.



ఆయనతో కూడా సినిమా చేస్తానని అనీల్ ప్రకటించాడు. కానీ అదెప్పుడు? అన్నది పక్కగా వెల్లడించలేదు. ప్రస్తుతం నాగార్జున హీరోగా రా కార్తీక్ దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. ఏడాది మిడ్లో ఈ చిత్రం రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. అదే జరిగితే అనీల్ తదుపరి ప్రాజెక్ట్ నాగార్జున తో సెట్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. నాగార్జున ఇమేజ్ కు తగ్గ కథ సిద్దంగా ఉంది అంటే అనీల్ మరో ఆలోచన లేకుండా ముందుకెళ్లిపోతాడు. ఒకవేళ నాగార్జున మిస్ అయితే ? అందుకు ఆస్కారం ఉన్న హీరోలు ఎవరు అంటే? టైర్ -2 హీరోలకు ఛాన్స్ ఉంటుంది.నాగచైతన్య, రామ్, నితిన్, విజయ్ దేవరకొండ, అఖిల్, కల్యాణ్ రామ్ లాంటి స్టార్లతో ఛాన్సెస్ తీసుకోవచ్చు. కళ్యాణ్ రామ్ తో అనీల్ కు మరో సినిమా కమిట్ మెంట్ ఉంది. -పటాస్- సినిమాతో అనీల్ ని డైరెక్టర్ గా పరిచయం చేసింది కళ్యాణ్ రామ్ అన్న సంగతి తెలిసిందే. ఆ సినిమా విజయంతోనే అనీల్ ట్యాలెంట్ బయట పడింది. ఆ విజయం అనీల్ జీవితాన్నే మార్చేసింది. ఈ నేపథ్యంలో కళ్యాణ్ రామ్ కోసం అనీల్ మరోసారి రంగంలోకి దిగిన ఆశ్చర్యపో వాల్సిన పనిలేదు. -పటాస్- కి సీక్వెల్ గా -పటాస్ 2- చేయాలని అభిమానులు చాలా కాలంగా కోరుతున్నారు. నాగ్ తో సెట్ అవ్వకపోతే గనుక కళ్యాణ్ రామ్ తో ఛాన్సెస్ ఎక్కువగా ఉన్నాయి. మరి అంతిమంగా హిట్ మెషిన్ తో ఛాన్స్ ఏ హీరో అందుకుంటాడో చూడాలి.



బీజ్ బ్లేజర్ ఫోటోషూట్ లో మిర్నా మీనన్ స్టన్స్



సమంత బప్పు బొమ్మ సిరీస్



# హిట్ కొడితే లేడీస్ లో ఆవిడో సంచలనం!

గీతూ మోహన్ దాస్ పాన్ ఇండియాలో ఇప్పుడో సంచలనం. తొలి సినిమా రిలీజ్ కు ముందే ఈ రేంజ్ లో వైరల్ అవుతుందంటే? అందుకు కారణం బోల్డ్ సీన్ తోనే విమర్శలకు దారి తీయడం అన్నది కాదనలేని నిజం. యశ్ కథానాయకుడిగా నటిస్తోన్న టాక్సిక్ పై ఇంత వరకూ సరైన బజ్ లేదు. ఒక్క గ్లింప్స్ తో మేకింగ్ పరంగా తానేంటో నిరూపించుకున్నారు. ఓ లేడీ డైరెక్టర్ ఆ రేంజ్ లో ఇంటిమేట్ సన్నివేశం డిజైన్ చేయడంతోనే గీతూ పేరు పాన్ ఇండియాలో మోరుమ్రుగుతోంది. హాలీవుడ్ మేకింగ్ స్టైల్లో మార్కెట్ లోకి వదిలిన గ్లింప్స్ పైనే సర్వత్రా చర్చ జరుగు తోంది.ఇంత వరకూ యశ్ పేరు మాత్రమే హైలైట్ అయింది. ఇకపై అతడితో పాటు గీతూ మోహన్ దాస్ కూడానిరంతరం చర్చకొచ్చే పేరుగా మారిపోయింది. ఇక సినిమా హిట్ అయితే పాన్ ఇండియాలో ఆమెకొచ్చే గుర్తింపు అసాధారణమైందే. ఇంత వరకూ భారతీయ చిత్ర పరిశ్రమలో ఓ లేడీ డైరెక్టర్ పేరు ఈ రేంజ్ లో వైరల్ అయింది లేదు. లేడీ డైరెక్టర్లు ఉన్నది అతి కొద్ది మందే. బాలీవుడ్ లో ఫరాఖాన్, కోలీవుడ్ లో సుధ కొంగర, టాలీవుడ్ లో నందినిరెడ్డి తప్ప ఇంకెవ్వరూ పెద్దగా కనిపించరు. 'కళ్లీ పాల్ లా ఓరు టీస- అనే ఓ చిత్రాన్ని పా రంజిత్ నిర్మించారు.ఈ చిత్రంతో అభీషా..స్నేహ..బెల్సిన్.. కనీష్కా సీఈ.. శివరంజిని డైరెక్టర్ చేసారు. కానీ వారు పెద్దగా వెలుగులోకి రాలేదు. ఆ తర్వాత మరే సినిమా డైరెక్ట్ చేసిన ఘనత వారికి లేదు. వీళ్లంతా తెరెక్కించిన సినిమాలు ఓ ఎత్తైతే? గీతూ మోహన్ దాస్ ఒక్కరే మరో ఎత్తులా నిలిచారు. వారి శైలికి భిన్నమైన చిత్రం. ఓ లేడీ డైరెక్టర్ టాక్సిక్ లాంటి బోల్డ్ కంటెంట్ ని ఎంచుకోవడమే పెద్ద సాహసం. అందులోనూ గ్లింప్స్ లోనే ఇంటిమేట్ సీన్స్ రాయడం అన్నది అంతకు మించిన సాహసం. దీంతో టీజర్, ట్రైలర్ ని ఇంకే రేంజ్ లో వదులుతుందో? అంటూ కుర్రాళ్లలో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.మూడు గంటల సినిమాలో ఇంకే రేంజ్ సీన్స్ ఉంటాయో? అంటూ చర్చించుకోవడం సర్వత్రా చర్చకు దారి తీస్తోంది. వాస్తవానికి ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్స్..సాంపిల్ టీజర్ వదిలిన సమయంలో? పెద్దగాహైప్ రాలేదు. రొటీన్ గ్యాంగ్ స్టర్ డ్రగ్ కంటెంట్ గా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ ను తీసుకుంది. ఓల్డ్ రొటీన్ కంటెంట్ తోనే సినిమా తీస్తున్నారనే టాక్ స్ప్రెడ్ అయింది. కానీ తాజా గ్లింప్స్ తో ఆ నెగిటివిటీ మొత్తాన్ని పాజిటివ్ గా మార్చేసింది.